

అనుదినం... జనస్వరం

రంగారెడ్డి-వికారాబాద్


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | గురువారం 26 అక్టోబర్ 2023 | www.navatelangana.com



జంగ్ ఘురూ...



- వేడెక్కిన ఎన్నికల వాతావరణం
- ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రకటనతో యుద్ధ క్షేత్రంలోకి..
- అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం
- క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటనలు, ప్రచార సభలు
- పల్లెల్లోకి ప్రచార రథాలు
- వ్యూహాలు, ప్రతి వ్యూహాల్లో నేతలు
- అన్నీ పార్టీలకు కొరకరాని కొయ్యగా అసంతృప్తులు
- కొనసాగుతున్న జంపింగ్‌ల పర్వం



2లో...

ఎన్నికల యుద్ధ క్షేత్రంలోకి అభ్యర్థులు దిగారు. మూడు ప్రధాన పార్టీలు తొలి జాబితా అభ్యర్థులను ఖరారు చేయడంతో ప్రత్యర్థితో పోటీకి సిద్ధం అయ్యారు. ఎన్నికల శంఖారావం పూరించి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సభలు, సమావేశాలతో జనాల్లోకి వెళ్తున్నారు. ప్రత్యర్థులపై మాటల తుటాలు పేల్చుతున్నారు. గెలుపునకు కావాల్సిన అన్ని అస్త్రాలను ప్రయోగిస్తున్నారు. ఒకరిపై ఒకరు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల రణరంగాన్ని రక్తి కట్టిస్తున్నారు. ఇతర పార్టీల నేతలను చేర్చుకుంటూ ప్రత్యర్థులకు సవాళ్ళు విసురుతున్నారు. అయితే అన్నీ పార్టీలకు అసంతృప్తులు కొరకరాని కొయ్యగా మారారు. వీరిని బుజ్జగించేందుకు అధిష్టాన పెద్దలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఏది ఏమైనా అన్నీ పార్టీలు ప్రజాక్షేత్రంలో తమ బలాన్ని నిరూపించుకునేందుకు ఎన్నికల జంగ్‌ను షురూ చేశాయి.

- నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గులాబీ జెండ పేదలకు అండ..

- కాంగ్రెస్ వచ్చేది లేదు .. ఏ గ్యారెంటీ ఇచ్చేది లేదు
- దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- కేసీఆర్ బీమా- ప్రతి ఇంటింటికీ ధీమా
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

5లో...

ఆరు గ్యారంటీలను గడపగడపకూ చేరవేద్దాం

- బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే
- కాలే యాదయ్య కుటుంబానికే పదవులు
- కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- షాబాద్‌లో పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

3లో...

నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు

- లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల సంఘం సూచనలు పాటించాలి
- ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతీ హోలికేరి

2లో...



కేసీఆర్‌ని గద్దెదించే శక్తి కాంగ్రెస్‌కే..

- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..
- బీఆర్ఎస్‌ను ఓడించే శక్తి బీజేపీకి లేదు
- సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడంలో బీజేపీ నిర్లక్ష్యం
- ప్రజల అభీష్ట మేరకు కాంగ్రెస్‌లోకి...
- కాంగ్రెస్ అవకాశం ఇస్తే గజ్వేల్ నుంచి పోటీ చేస్తా
- మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

వార్త మెయిన్ పేజీలో...

కొడంగల్‌లో హైడ్రామా

- మేము మోసపోయాం.. మీరు మోసపోకండి
- కొడంగల్‌లో కర్నాటక రైతుల ప్లకార్డులతో ర్యాలీ
- మా దగ్గర 3 గంటల కరెంటు కూడా లేదు
- కర్నాటక రైతులను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా



ర్యాలీలో పాల్గొన్న రైతులు



నవతెలంగాణ-కొడంగల్

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మవద్దని కర్నాటక రైతులు అన్నారు. కర్నాటక రైతులు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లేకార్డులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ హామీలు అమలు కావడంలేదని, కొడంగల్ ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవని నమ్మితే మోసపోతే గోసపడతామని కర్నాటకలో ఓటు వేసి

2లో...

‘ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్’

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో వివిధకాలనీల ప్రజలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం అన్నారు. పార్టీలో చేరిన వారు సంతోష్ ముదిరాజ్, వసంత్, శ్రీను, రాఘవేంద్ర, అజయ్, మురళి, అరవింద్, మోహన్, నాగరాజు, మహేష్ ఉన్నారు.



2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి - వికారాబాద్

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

కొడంగల్‌లో హైడ్రామా



(మొదటి పేజీ తరువాయి)

గెలిపించిన ప్రజలే నేడు ఆ పార్టీ తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ఐదు హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. గతంలో రైతులకు 12 గంటల కరెంటు ఇస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని అన్నారు. దీంతో వరి ఎండిపోతుందని రైతులు వాపోయారు. రైతులకు రూ.5వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదన్నారు. ఇచ్చిన హామీలు ఇవ్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతుందన్నారు. తెలంగాణలో ఆరు హామీల పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన కర్నాటక రైతులను పోలీస్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. దీంతో కాంగ్రెస్ నాయకులు కర్నాటక రైతులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు కర్నాటక రైతులకు పర్మిషన్ లేకుండా ఎలా చేస్తారని సీఐ రాములును నిలదీశారు. కర్నాటక రైతులను డబ్బులకు తీసుకువచ్చి కావాలని కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కర్నాటక రైతులని అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు అక్కడికి చేరుకొని పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులను తీసుకొని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి నినాదాలతో బయలుదేరి నిరసన తెలియజేశారు. కర్నాటక రైతులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

జంగ్ షురూ..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. అభ్యర్థుల ఎన్నికల ప్రచా రం వాడివేడిగా కొనసాగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటిం చింది. కాంగ్రెస్ ఆరు నియోజకవర్గాల్లో, బీజేపీ రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటిం చింది. దాంతో ఆయా నియోజకవర్గాల్లో ఎన్ని కల వాతవరణం రసవత్తరంగా కొనసాగు తోంది. ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అభ్య ర్థులు శతవిధాలా కృషిచేస్తున్నారు. దుర్గష్టమి వేడుకను ఎన్నికల ప్రచార వేదికగా మార్చుకుని ఆ ప్రాంతాల్లో ప్రజలను అక్కున చేర్చుకునే ప్రయత్నాలు చేశారు. గడపగడపకూ ప్రచారం క్యార్రక్రమం పేరుతో ఆయా పార్టీల నుంచి టికె ట్ ఆశిస్తున్న ఆశావాహులు సైతం ఎవరికీ వా రు ప్రచారం చేసుకుంటున్నారు. ఇక టికెట్ వచ్చిన అభ్యర్థులు ఎన్నికల ప్రచారం కోసం ప్రచార రథాలు సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే పల్లెలోకి ప్రచార రథాలు వెళ్లాయి. కొన్ని నియో జకవర్గాల్లో తమ ప్రాంతంలో ఉన్న ప్రధాన స మస్యలను గుర్తించి.. నియోజకవర్గం మ్యాని ఫెస్టోను కూడా ప్రజల ముందుకు తీసుకుపోవడానికి అభ్యర్థులు రెడీ అవుతున్నా రు. ప్రజానాడిని పసిగట్టేందుకు ప్రత్యేక టీంలతో సర్వేలు చేయిస్తున్నారు. ఏఏ అంశాల పై ప్రజలకు భరోసా ఇచ్చేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు బీజీబీజీ అయ్యారు. అలాగే అధికా ర, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రచార సభల్లో ప్రత్యర్థిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రెస్‌మీ ట్లు పెట్టి మరీ సవాళ్ల విసురుతున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపై ఒకరు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు.

అశావాహులను బుజ్జగించే పనిలో అగ్రనాయకత్వం..

ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ నాయ కులు ప్రత్యామ్నాయం కోసం అన్వేషణ చేస్తు న్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే అవకాశా లను అందిపుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నా రు. ఇప్పటికే జిల్లాలో బీఆర్ఎస్ ముఖ్యనాయ కులు కాంగ్రెస్ గూటికి చేరారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి ఇటీవల కాం గ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కల్వకుర్తి నియోజ కవర్గంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బీ ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ నుం చి కల్వకుర్తి టికెట్ దక్కించుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సైతం పార్టీ మారేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసుకున్నట్టు తెలుస్తోంది. బీజేపీ నుంచి టికెట్ ఆఫర్ వచ్చినట్టు రత్నం వర్గీ యులు తెలుపుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి దాదాపు ఖరారు అయినట్టు తెలుస్తోంది. రత్నం పార్టీ మార్పు బీఆర్ఎస్‌ను కొంత ప్రమాదంలోకి నెట్టినట్లు అవుతుందని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. పరిగిలో బీఆర్ఎస్‌కు తిరుగు లేదని అందరూ భావించారు. కానీ డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో పరిగిలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. మహేశ్వరం నియోజ కవర్గంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం గులాబీని వీడి హస్తం గూటికి చేరేందుకు సి ద్ధమయ్యారు. ఇలా అధికార పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో అసంతృప్తులు పార్టీ వీడుతున్నారు. ఈ తరుణంలో అగ్రనాయకత్వం రంగంలోకి దిగి వలసలను నివారించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్, బీజేపీ నాయకులు సైతం ఇతర పార్టీలోకి చేరుతున్నారు.

అయితే తమ నేతలు పార్టీ మారితే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం పడుతుందని భావిస్తున్న ఆయా పార్టీలు తమ నేతలను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏదిఏమైనా ప్రధాన పార్టీల అభ్యర్థులు యుద్ధక్షేత్రంలోకి వెళ్లడంతో ఎన్నికల జంగ్ షురూ అయింది.

నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు. రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్ నుంచి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించినట్టు తెలిపారు. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారని కలెక్టర్ సూచించారు.

నాయకులను కలిసిన బీసీ ఐక్య వేదిక సభ్యులు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



విజయదశమి దసరా పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పోటీకి సిద్ధమవుతున్న నాయకులను బీసీ ఐక్య వేదిక సభ్యులు కలిశారు. బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, మియాపూర్ బీసీ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్, బీసీఎఫ్ ప్రధాన కార్యదర్శి యాదయ్య, యువజన బీసీ అధ్యక్షులు తిరుపతి మరియు బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్, కార్పొరేటర్ జగదీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్‌లను కలిసి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో ‘వాల్‌మార్ట్ వృద్ధి’ విక్రయాలలో పెరుగుదల

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ ద్వారా వాల్‌మార్ట్ వద్ధి అమ్మకందారులు 70 శాతం (వైవోవై) కంటే ఎక్కువ అమ్మకాలు జరిపారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వాల్‌మార్ట్ సోర్సింగ్ సప్లయర్ డెవలప్‌మెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జాసన్ ఫ్రెమ్‌స్టాడ్ మాట్లాడుతూ సమ్మిళిత ఆర్థిక వద్ధిని పెంపొందించడంలో వాల్‌మార్ట్ నిబద్ధతలో ఎంఎస్‌ఎంఈలు సాధికారత పొందడం ప్రధానాం శం అన్నారు. వాల్‌మార్ట్ వద్ధి ద్వారా భారత్‌లోని మా భాగస్వాముల నుంచి అద్భుతమైన సంకల్పాన్ని చూశామన్నారు. వృద్ధి దిశగా వాళ్ల ప్రయాణానికి మద్దతు ఇస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి గైడెన్స్ తో అబ్బీ ఫ్యాషన్స్ 2022లో ఫ్లిప్‌కార్ట్‌లోకి వచ్చిందన్నారు. గతంలో రాజస్థాన్, ఢిల్లీలో స్థానికంగా ఉండేదన్నారు. ఈ బ్రాండ్ కొత్తగా ఆన్‌లైన్ రీచ్ ద్వారా భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిందన్నారు. ఫలితంగా మొత్తం అమ్మకాలలో 25 శాతం వద్ధి నమోదైందన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి ద్వారా ఫ్లిప్‌కార్ట్ మార్కెట్ ప్లేస్‌లోకి ప్రవేశించిన మరొక వ్యాపారం.. నేచురలీ పహాడీ అన్నారు. ఇది హిమాలయాల్లోని స్థిరమైన, పోషకమైన ఉత్పత్తులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ వ్యూహాత్మక చర్య ఫలితంగా 300 శాతం అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ రాకేష్ కృష్ణన్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో అమ్మకందారులకు అవకాశాల ను కల్పించడమే ఫ్లిప్‌కార్ట్ లక్ష్యమన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి అమ్మకందారులు మా ప్లాట్‌ఫారమ్ ద్వారా గణనీయమైన అమ్మకాల మైలురాళ్లను సాధించడాన్ని చూసి సంతోషిస్తున్నామన్నారు. ఇది తమ బలమైన భాగస్వామ్యానికి నిదర్శనమన్నారు. స్వస్తి ప్రోగ్రాం డైరెక్టర్ జోసెఫ్ జూలియన్ మాట్లాడుతూ భారతదేశంలో ఎంఎస్‌ఎంఈల సామర్థ్యాలను పెంపొందించడానికి వాల్‌మార్ట్ వృద్ధిలో భాగమయ్యామ న్నారు. వారి స్థిరమైన వద్ధికి అవసరమైన జ్ఞానం, వనరులను అందించడా నికి కట్టుబడి ఉన్నామన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి భారత్‌లోని ఎంఎస్‌ఎంఈలకు సాధికారత కల్పించనుందని తెలిపారు.

నేడు, రేపు ఆంత్రోపాలజీ, డిజిటల్ కల్చర్‌పై సదస్సు

నవతెలంగాణ-మియాపూర్

ఇంటర్నేషనల్యూనియన్ ఆఫ్ ఆంత్రోపాలజీ అండ్ ఎ్థో లాజికల్ సైన్సెస్ (ఐయూఈఏఎస్) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఈనెల 26, 27వ తేదీల్లో అంతర్జాతీయ ఆంధ్ర పాలసీ, కల్చర్ పై రెండువేలపాటు సెమినార్ నిర్వహిస్తున్నట్టు ఆ విభాగం ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులు వ్యక్తుల నడవడిక తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. దేశంలోనే నలుమూలన ఉన్న అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనివర్సిటీల ప్రొఫెసర్, విద్యార్థులు ప్రతినిధులు, ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

గ్రామ కంఠం భూమి ఆక్రమణ

- అడ్డుకున్న అధికారులు , గ్రామస్తులు



నవతెలంగాణ-ఆదిభట్ల

గ్రామ వారసత్వంగా వస్తున్న గ్రామ కంఠం భూమి కొందరు బడా వ్యాపారులు నకిలీపత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారు. ఆదిభట్ల మున్సిపాల్టీలోని ఎంపి పటేల్ గూడ గ్రామ పరిధిలోని మంగల్‌పల్లికి చెందిన షౌకత్ అలీ అనే వ్యక్తి గ్రామకంఠం భూమి ఎకరా పది గుంటలు చదును చేసుకున్నాడు. ప్రీ కాస్ట్ వాల్స్ వేస్తుండగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు పొట్టి నరసింహ, పైళ్ళ తిరుమల్ రెడ్డి, పొట్టి శ్రీనివాస్, షేక్ మీరా సాబ్ పనులను బుధవారం అడ్డుకున్నారు.ఈ విషయంపై స్థానిక ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి, తహసీల్దార్ అన్వరుద్దీన్, ఆర్ఐ కృష్ణకు తెలియజేశారు.దీంతో వారు వెంటనే స్పం దించి నిర్మాణ పనులను అడ్డుకుని, కూల్చివే సినట్టు బీఆర్ఎస్ మండల నాయకులు పొట్టి శ్రీనివాస్ తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరిన మేడిపల్లి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-మొయినాబాద్



బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి పలువురు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మేడిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కామిని నవీన్‌కుమార్‌కు ఎమ్మెల్యే గులాబి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బాకారం అంజయ్య, గ్రామ ఉపసర్పంచ్ జొన్నాడ శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, బుచ్చయ్య, బాలరాజ్, పాండు, శ్రీనివాస్, మల్లేష్, రమేష్, రాజు, తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి గడపకూ చేరవేద్దాం

- బీఆర్ఎస్, బీజేపీ దొందూదొందే..
- కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



నవతెలంగాణ-షాబాద్

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా పని చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి బీబీ మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకూ చేరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని అన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ విజయం కోసం పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి సైనికుడిలా కృషి చేయాలని కోరారు. బీజేపీ అధికారంలో ఉండి దేశ ప్రజలను కులాలు, మతాలుగా విభజించి పాలిస్తున్న, మత రాజకీయాలకు చరమగీతం పాడాలన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతోందన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబాలకే పదవులు ఉన్నాయనీ, వీరిని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపి, సామాన్యులు కూడా రాజకీయ పదవులు అనుభవించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రాష్ట్రంలో బీఆర్ఎస్‌లు ఒకరికి ఒకరు సహకరించకుంటున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్లు మహాలక్ష్మి మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా రైతుకు ఎకరాకు ఏటా రూ.15 వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ. 12వేలు వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్, చేయూత, నెలకు రూ. 4వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, 3వ వికాసం, కళాశాల విద్యార్థులకు రూ. 5లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహజ్యోతి. ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు ప్రకటించినట్టు వివరించారు. అంతేకాకుండా మహిళలకు కల్యాణలక్ష్మి రూ.లక్షా ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం కూడా అందజేస్తామన్నారు. మండల పరిధిలోని ఎట్లఎర్రవల్లి, ఆప్పారెడ్డిగూడ, కుర్వగూడ, మక్తగూడ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు వారి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, మల్లేష్, పొన్న, జయమ్మవెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రషీద్‌పటేల్, నర్సింహారావు, తమ్మలి రవీందర్, ఆక్తర్‌పాష, బుర్ర అంజనేయులుగౌడ్, చెన్నయ్య, బుచ్చయ్య, యాదయ్య, పెంటారెడ్డి, అశ్వజ్జలీ, హైమద్ లీ, డీసీసీ ప్రధానకార్యదర్శి భార్గవరాం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అశ్విని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలకిష్టారెడ్డి, నాయకులు దండు రాహుల్ గుప్తా, చంద్రయ్య, వెంకటేష్, సుభాష్‌రెడ్డి, కిష్టయ్య, చిన్నయ్య, రవి, శ్రీశైలం, యాదగిరి, సత్యనారాయణ, రవీందర్ శేఖర్, నాయక్, పామెన నర్సింహులు, మాణిక్యంగౌడ్, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



ఎదురెదురుగా రెండు లారీలు ఢీ..

- ఇద్దరు డ్రైవర్లు అక్కడికక్కడే మృతి
- క్లీనర్లకు తీవ్ర గాయాలు
- తమ్మలోనిగూడ గేట్ ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో ఘటన





నవతెలంగాణ-యాచారం

యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మలోనిగూడ గేట్ ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం 25న తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో మాల్ నుంచి హైదరాబాదు వైపు వెళ్తున్న (ఏపీ 07 టిఎన్ 4777) లారీని హైదరాబాద్ నుంచి మాల్‌కు వెళ్లుతున్న (కేఏ 56 2261) లారీ నిర్లక్ష్యంగా ఢీ కొట్టింది. ఈ లారీ డ్రైవర్ అయినా నిలదడాకర్ దత్తు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, అతివేగంగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొట్టాడు. మాల్ వైపు నుంచి వస్తున్న వాహనం డ్రైవర్ ఆజాద్ అక్కడికక్కడే మృతి చెందగా, క్లీనర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ దత్తు కూడా అక్కడే మృతి చెందాడు. లారీ క్లీనర్ రావులకి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరు లారీ క్లీనర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నేడు శంకర్‌పల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-శంకర్‌పల్లి

నేడు శంకర్‌పల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్టు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శంకర్ పల్లిలో పల్లె రుచులు రెస్టారెంట్ పైన నూతన కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కుర్మలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని నిరసన



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కుర్మలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కేవై సీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నర సింహ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ మహేందర్, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేష్ అన్నారు. బుధవారం అసెంబ్లీ ఎదుట అమరవిరుల స్థూపం వద్ద కుర్మ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో కుర్మలకు అన్ని పార్టీలు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వా లని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుర్మ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేష్, కురుమజిల్లా అధ్యక్షజలు శ్రీశైలం, కురుమగౌడ, రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్, మురుమ సత్యం, కుర్మ జోగు సోమయ్య,కట్న సాయి కుమార్, చిందం రాజ్ , జిల్లా కార్యదర్శి ఉబ్బటి సత్యం,మిర్యాల సాయి కుమార్,గౌది చర్ల శ్రీశైలం, భోజన సాయిరాం, బక్క కన్నీ, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై ప్రతి ఓటర్‌కూ అవగాహన కల్పించాలి

- పార్టీ శ్రేణులదే అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర
- మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలి
- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్



నవతెలంగాణ-మంచాల

బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రతి ఓటర్‌కూ అవగాహన కల్పించి, ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ అధ్యక్షులు చీరాల రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో రైతుబంధు ఎకరానికి రూ.16 వేలు, పేద మహిళలకు రూ.3 వేలు, రూ.4 వందలకే వంటగ్యాస్, జర్నలిస్టులకు వైద్య భీమా, ఆరోగ్య శ్రీ పథకం రూ.15 లక్షలు, హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లు, రేషన్ పై సన్న బియ్యం, ఆసరా పింఛన్లు రూ. 5016 లు, మహిళా పొదుపు సంఘాలకు భవన నిర్మాణం, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, అనాథ పిల్లలకు ప్రత్యేక పాలసీ, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత, మైనార్టీ సంక్షేమాన్ని మరింత పెంపు మొదలు అంశాలపై ప్రజలకు తెలియజేయాలని కోరారు. వీటితో పాటు 14 ఏండ్ల కాలంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసిన తీరును కూడా ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు, నాయకులకు తెలిపారు.ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాల్గోవ సారి గెలుపులో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు.

సాయిరెడ్డిగూడ మల్లన్నస్వామి ఆలయ నిర్మాణానికి రూ 11లక్షలు విరాళం



నవతెలంగాణ-షాబాద్

మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ శ్రీ మల్లన్నస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.11లక్షల విరళం అందించిన్నట్టు సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన దోనూరి గోపాల్ బుధవారం తెలిపారు. షాబాద్ మండల పరిధి లోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడ గ్రామంలోని శ్రీమల్లన్న స్వామి దేవాలయ పునరుద్ధరణకు తనవంతు సాయం గా రూ. 11లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఈ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, పొన్న సుధకర్‌రెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామస్తులు శేఖర్ రెడ్డి, దోనూరి శంకరయ్య, కృష్ణ, రవీందర్, కుమార్, హనుమంత్, కరుణకర్ లింగేశ్వర్, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

శాసనసభ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు



నవతెలంగాణ-మహేశ్వరం శాసనసభ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజు మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ కార్య దర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ ఆధ్వ ర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు తలారి మల్లేశ్, ఉపాధ్యక్షుడు యాదగిరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్సే

- తనను అధిక మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీమ్ భారత్



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ మని కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీమ్ భారత్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పార్టీ గెలుపుపై సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్సేనని, ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ కార్డులు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, వికాసం, చేయూత పింఛన్లు, కాంగ్రెస్ ప్రతి కార్యకర్తా గడపగడపకూ వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. అంతే కాకుండా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు గోనే ప్రతాపరెడ్డి, దేవర వెంకటరెడ్డి, మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, బండారు ఆగిరెడ్డి, పాండు, మల్లేష్, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీను, మంగలి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌కే ప్రజల మద్దతు'



నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్‌ఎస్‌కే ప్రజల మద్దతు ఉందని, పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్‌ఎస్ మన్సాన్ పల్లి ఇన్‌చార్జి మునగపాటి నవీన్ అన్నారు. బుధవారం గ్రామంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలను గ్రామ సర్పంచ్ కంది ఆరుణ రమేశ్‌తో కలిసి నియ మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్ట పరుస్తు మంత్రి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని కోరారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి మండలంలో చేస్తున్న అభి వృద్ధి పనులను ప్రతి కార్యకర్తకు వివరిం చాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొనసాగించేందుకు మరోసారి మంత్రి సబి తాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర మోని నర్సింహా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, జాన్‌రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రాజుయాదవ్, రాఘ వేందర్ గౌడ్, రమేశ్ యాదవ్, ఆంజనేయులుగౌడ్, సురేందర్‌గౌడ్, బాల్ రాజ్, రాజురెడ్డి, పాండుయాదవ్,కృష్ణ తదితరులు ఉన్నారు.

టీపీసీసీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అశ్వక్ అలీ



నవతెలంగాణ-షాబాద్

టీపీసీసీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అశ్వక్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా సోహేల్ ఎంపిక చేశారు. షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ అశ్వక్ అలీ గతంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అశ్వక్ అలీ మాట్లాడుతూ అధి ష్టానం తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్ప గించినందుకు పార్టీ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా సోహెల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సమస్యలపై స్పందించని ఏఈ

- పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోని ఏఈ
- విద్యుత్ సమస్యల పరిష్కరించాలి : మండల ప్రజలు డిమాండ్

నవతెలంగాణ-మొయినాబాద్

మండల కేంద్రంలో విద్యుత్ ఏఈ బానోతు హేము విద్యుత్ సమస్యల పట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. విద్యుత్ సమస్యలు పరిష్క రించాలని పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదు. విద్యుత్ కార్యాలయానికి నేరుగా వెళ్లి సమస్య విన్నవించుకుందామనుకున్నా ఆయన అక్కడ కూడా ఉండటం లేదనీ, ఇతర అధికారులను సమాచారం అడిగిన ఏఈ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు ఎప్పుడు వెళ్లుతాడో తమకు కూడా తెలియదని వెల్లడించారు. దీంతో మండలంలోని విద్యుత్ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. మండల కేంద్రంలో ఒక లబ్దిదారుడు సమస్య పరిష్కారానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పదుల సంఖ్యలో ఫోన్లు చేసినా స్పం దించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఏఈ ప్రజలకు అందు బాటులో ఉంటూ సమస్యలు పరిష్క రించాలని మండల ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ఐబీఎస్ విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-శంకర్‌పల్లి

వాహనాలను అజాగ్రత్తగా నడుపుతున్న ఐబీఎస్ విద్యార్థులకు బుధవారం ట్రాఫిక్ పోలీసులు, సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్, అవ గాహనా కార్యక్రమం నిర్వహించినట్టు మోకిలా పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీ సులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ వారం రోజుల క్రితం కొల్లూరు గేట్ సమీపంలో ఐబీఎస్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఆక్సిడెంట్ చేయడంతో శంకర్‌పల్లి లోని జన్వాడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్టు తెలిపారు. వైలేషన్స్ చేసిన వారిపై చలానాలు , విధించి వారికి కాన్సిలింగ్ నిర్వహించిన తరువాత వారిని పంపించడం తెలిపారు.

రాఘవపూర్ చెక్ ఫోస్టుల వద్ద నగదు స్వాధీనం





నవతెలంగాణ-పరిగి

పరిగి మండల పరిధిలోని రాగపూర్ చెక్ ఫోస్టు వద్ద బుధవారం నిర్వహించిన తనిఖీల్లో పరిగి పోలీసులు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం రాగాపూర్ చెక్ పోస్ట్ దగ్గర యాదగిరి దగ్గర నుండి రూ.1,50,000, యాదిరెడ్డి నుండి రూ.1,33,500 స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు





- ఒకరికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

నవతెలంగాణ-మోమిన్‌పేట

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కాస్లాబాది గ్రామ సమీపంలో తాండూర్ నుండి సంగారెడ్డి వెళ్తున్న తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్నది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అమ్మాయికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌కి ఫోన్ చేయడంతో 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదకరంగా రోడ్లు



- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వికారాబాద్‌రూరల్

వికారాబాద్ నుంచి మదనపల్లి, నాగ్సన్‌పల్లి, మోత్కుపల్లి, బార్వాద్ వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమై వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలు పెద్దవిగా ఉండడం వలన రాత్రి సమయంలో వాహనదారులకు పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ మార్గం నుంచే ఈ గ్రామాల నుంచి విద్యార్థులు స్కూలు, కాలేజీలకు బస్సులో ప్రయాణిస్తుంటారు. కొన్ని రోజుల కింద ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి గుంతలో ఇరుక్కుపోయింది. ఇలాంటి ఘటనలు జరగడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వికారాబాద్ డీఎస్పీ



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలైన పలు గ్రామాలు నాగారం, కేరెల్లి, ధారూరు జరిగే పోలీస్ కేంద్రాలను డీఎస్పీ కే నర్సింలు ప్రత్యేకించి సందర్శించారు. ఈ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని విషయమై ఎస్ఐకి డీఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రశాంతమైన వాతా వరణంలో పోలింగ్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా నవంబర్ 15 ధారూరు స్టేషన్ గ్రామ పరిధిలో క్రిస్టియన్ జాతర ఉన్నందున ఈ క్రిస్టియన్ జాతర పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్న పాస్టర్లతో జాతర విషయమై చర్చించారు. భారీగా జనాలు వచ్చే అవకాశమున్నందున పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణ ఎస్ఐ సంతోష్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గులాబీ జెండ పేదలకు అండ

- కాంగ్రెస్ వచ్చేది లేదు ఏ గ్యారెంటీ ఇచ్చేది లేదు
- కేసీఆర్ బీమా ఇంటింటికీ ధీమా
- బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు వరం
- కారు గుర్తుకు ఓటేద్దాం పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం
- మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

గులాబీ జెండా పేద ప్రజలకు అండ అని మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్







రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనీ శ్రీసాయి గణేష్ గార్డెన్‌లో ఫంక్షన్ హల్ జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి, చేవెళ్ల ఎంపీ పాల్గొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెసోళ్లు కల్లబొల్లి మాటలు చెబుతారనీ, బీజేపీ బూటకపు మాటలు చెబుతోందని వారితో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు, రైతుబంధు డబ్బుల పెంపుతో పాటు మహిళల కోసం ప్రత్యేక స్కీంల ప్రకటించారాని, అర్హులైన మహిళలకు నెలనెలా జీవన భృతి అందిస్తామని, పేద మహిళలకు రూ. 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తామని హామీ ఇచ్చారు. తెల్లకార్డు ఉన్న ప్రతి



పేదఇంటికి రైతుబీమా తరహాలోనే ఎల్ఐసి ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంచినట్లు ఆమె తెలిపారు. పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించిన కొప్పుల మహేష్ రెడ్డిని మరో సారి ఆశీర్వదించి గెలిపించాలని మంత్రి, ఎంపీ కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు అనిల్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి ప్రతిమ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ మల్లేషం, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, దోమ సర్పంచ్ కే. రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి లక్ష్మయ్య, కోఅప్షన్ సభ్యులు ఖాజాపాషా, పరిగి మార్కెట్ చైర్మెన్ సురేందర్, మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాజగోపాల చారి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, ప్రజా ప్రతినిధులు యువ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మద్యం, నాటు సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- ఎక్సైజ్ సీఐ అనంతయ్య

నవతెలంగాణ-తాండూరు రూరల్

అక్రమ మద్యం నాటు సారా తయారుచేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ అనంతయ్య అన్నారు. బుధవారం తాండూరు మండలం రాంపూర్ కింది తండాలో నమ్మదగిన సమాచారం మేరకు చవాన్ మోహన్ పొలంలో నాటు సారా తయారు చేసే బట్టిని ధ్వంసం చేసి అక్కడ దాచిపెట్టిన 800 లీటర్ల బెల్లం పానకం పారబోసి చావన్ మోహన్‌పై కేసు నమోదు చేశారన్నారు. సీఐ అనంతయ్య మాట్లాడుతూ..అనుమతి లేకుండా సారా, మద్యం విక్రయించిన వారి పైన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. శుభకార్యాలుంటే తప్పనిసరిగా ఎక్సైజ్‌శాఖ అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ ఎక్సైజ్‌శాఖ అధికారులకు సహక రించాలన్నారు. అక్రమంగా మద్యం విక్రయించినా తరలించిననా వెంటనే సమాచారం అందిస్తే వారిపైన కఠినమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రాములు. కానిస్టేబుల్ కృష్ణ, కాజా మియా ఉన్నారు.



బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో బుధవారం చౌడాపూర్ మండలంలో ఈర్ల వాగు తండాలో కాంగ్రెస్ నాయకులు 90 మంది, మహమ్మదాబాధ్ మండలంలో చౌదర్‌పల్లి గ్రామంలో పార్టీ ప్రెసిడెంట్ చంద్ర నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నుండి 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు 40 రోజులు



కష్టపడి పని చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచించా



రు. శ్రీనివాస్, గోపాల్, భరత్, బాబు, రవి, రాంచందర్, రాహుల్, విజయ్, దశరథ్, సంతోష్, శ్రీను, అనిల్, బాలు, రాములు, తేజ్యా, రవి, వడ్డే. రాజు, కావలి పెద్ద భీమయ్య, రాజు నాయక్, రూప్ సింగ్, చారి, వెంకట్ నాయక్ పాలొతీఙ్గన్నారు. తరులు పాల్గొన్నారు.

'తాండూరు అభివృద్ధి రోహిత్ రెడ్డికే సాధ్యం'



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితోనే సాధ్యమని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. బుధవారం ఉద్యమకారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 'ఎమ్మెల్యే పైలెట్ వెంటే మేము ఉంటాం' అని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా మారుస్తున్నారని రాష్ట్రం ఇలాగే సుభిక్షంగా ఉండాలంటే సీఎం కేసీఆర్ సారే మళ్లీ రావాలని ఎమ్మెల్యే తెలిపారు. పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. ఎలాగైతే ఉద్యమంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. తాండూరు అభివృద్ధి కూడా యువ నాయకుడు రోహిత్ రెడ్డి కే సాధ్యమన్నారు. తామంతా రోహిత్ రెడ్డికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీరమని, ముజీబ్ ఖాన్, ఫిరోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



- 6 గ్యారెంటీల ప్రచారంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-కోట్‌పల్లి

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 6 గ్యారంటీల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కంకణాలపల్లి, కంకణాలపల్లి తండాలో గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని మరిసారి గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ జనరల్ సెక్రటరీ వాయిద్ మీయ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అయుబ్ అన్సారీ, మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ సురేందర్, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, గ్రామకమిటి అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, నాయకులు రాములు నాయక్, రమేష్ నాయక్, వినోద్ నాయక్, అక్బర్, షశికుమార్, అశోక్, వివిధ గ్రామాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీసెల్ మండలాధ్యక్షునిగా కే.సర్వేశ్వర్



నవతెలంగాణ-మర్పల్లి

మండల బీసీసెల్ మండలాధ్యక్షునిగా కుమ్మరి సర్వేశ్వర్ నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సర్వేశ్వర్‌కు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్వేశ్వర్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బీసీసెల్ మండల అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన నాయకులకు సర్వేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధి కోసం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తానని మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రవీందర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు నగేష్, శివ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్సే'



నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ పూర్వవైభవం సాధించి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. బుధవార మండలం రాంనగర్, గోప్యానాయక్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ...బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ ఒకటే అన్నారు. గతంలో పరిగి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ వల్లే సాధ్యమైందని పరిగి గడ్డపై హస్తం జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగు నిండుతాయన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్
- కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-తాండూరు

తాండూరులో బీఆర్ఎస్ నుండి ముగ్గురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పలువురు బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్‌లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు వెయ్యి మంది వరకు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. బుయ్యని మనోహర్‌రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు బోయ రవి రాజు, నీరజ బాల్ రెడ్డి, అబ్దుల్ రజాక్, అబ్దుల్ రావుఫ్, నాయకులు బాల్ రెడ్డి, మక్బుద్, శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ జెండాను తాండూరులో ఎగరవేస్తామన్నారు. తాండూరులో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్‌ను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. రానున్న 2 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రజలందరూ బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మోసపూరిత హామీలను సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను 9 ఏండ్లుగా మోసం చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి కొడంగల్‌లో నాపై పోటీ చేసి గెలువు



- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి
- టికెట్లు అమ్ముకునేందుకే టీపీసీసీ పదవి
- రేవంత్ రెడ్డికి మరోసారి ఓటమి తప్పదు

నవతెలంగాణ-కొడంగల్

గత ఎన్నికల్లో కొడంగల్ నుండి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారని విషయం మర్చిపోయారని ఈ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిపై గెలిచి చూపించాలన్నారు. కొడంగల్‌లో ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేపై ఓటమి చెంది ప్రస్తుతం కేసీఆర్ కొడంగల్‌లో పోటీ చేయాలనడం వ్యక్తిగతంగా తన స్థాయిని పెంచుకోవడానికి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అయిన తర్వాత కాంగ్రెస్ నాయకులు 300 కోట్లకు కొన్నారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్లను ఒక్కొక్కటి 10 నుండి 50 కోట్లకు అమ్ముకున్నారన్ని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్లు అమ్మేందుకే టీపీసీసీ పదవిని కోన్నారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అన్నారు. కొన్నేండ్లుగా కాంగ్రెస్‌లో పని చేస్తున్న సోమశేఖర్ రెడ్డి రూ.50 కోట్లు ఇస్తేనే టికెట్ ఇస్తామని రేవంత్ రెడ్డి అంటున్నాడని సోమశేఖర్ రెడ్డి చెబుతున్నారని అన్నారు. 9 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి 9 సార్లు కూడా కొడంగల్‌కు రాలేదన్నారు. 9 ఏండ్లు హైదరాబాద్‌లో ఉండి ఆర్ టీఐ చట్టం కింద డబ్బులు సంపాదించడం, బినామీ కంపెనీలు పెట్టి డబ్బులు సంపాదించడం తప్ప కొడంగల్ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల కోసమే రేవంత్ రెడ్డి రాత్రి సమయాల్లో వచ్చి వెళ్తున్నారన్నారు. 2 సార్లు జిమ్మిక్కుల ద్వారానే కొడంగల్‌లో గెలిచారన్నారు. గుర్నాథ్ రెడ్డి ఆశీస్సులతోనే కొడంగల్‌లో గెలుపొందామన్నారు. నందారం వెంకటయ్య, గుర్నాథ్‌రెడ్డిలకన్నా తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేశాన్నారు. కొడంగల్ రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి అయిందని చెప్పుకుంటున్నావు కదా గుర్నాథ్ రెడ్డితో ఏం అవసరం వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ రూ.600 కోట్లు ఇస్తే గ్రామ గ్రామానా తిరిగి అభివృద్ధి చేశామన్నారు. కేటీఆర్ రూ. 100 కోట్లు నిధులు అందిస్తే 2 మున్సిపాలిటీల ఏర్పాటు చేసుకున్నమన్నారు. కేటీఆర్ దత్తత తీసుకున్న తర్వాత 2 మున్సిపాలిటీలు ఏర్పాటు చేసుకోవడంతో 100 కోట్ల నిధులు మంజూరు చేశారని 3 మండలాలు ఇచ్చారని ఒక జూనియర్, డిగ్రీ కళాశాల రూ.6 కోట్ల తో తిమ్మారెడ్డిపల్లి బ్రిడ్జి నిర్మాణం చేశారన్నారు. కేటీఆర్ దత్తత తీసుకున్న తర్వాతనే కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, శాసం రామకృష్ణ, మాజీ మార్కెటీ వైస్ చైర్మన్ బీములు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నామినేషన్‌కు డబ్బు అందజేత



నవతెలంగాణ-దోమ

బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి ఎమ్మెల్యే నామినేషన్‌కు రూ.10 వేలను దోమ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సి. బిచ్చిరెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో రూ.10 వేలను ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి అందజేశారు. రాష్ట్ర యువ నాయకులు అనిల్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి ప్రతిమ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ మల్లేషం, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, దోమ సర్పంచ్ కే. రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి లక్ష్మయ్య, కో అప్షన్ సభ్యు లు ఖాజాపాషా, పరిగి మార్కెట్ చైర్మెన్ సురేందర్, మండలా ధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు, ప్రజా ప్రతినిధులు యువ నాయకులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన పెంజర్ల మైనార్టీలు

నవతెలంగాణ-కొత్తూరు



మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన కొంతమంది మైనారిటీలు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారికి పార్టీ కండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో షాద్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకునేందుకు మరొకసారి తనను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో చోటా మియా, మున్నార్ అలీ, బాబుమియా, షరీఫ్, అడ్డు, దస్తగిరి, బాబా, పాషా, మైముద్, ఎర్రోళ్ల నరసింహ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, నాయకులు దేశాల భీమయ్య, మండల కార్యదర్శి బి రాజు, మాజీ సర్పంచ్ వనం బాలరాజు, రైతు కోఆర్డినేటర్ వనం శేఖర్, సహదేవ్, నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ పట్టణంలో బుధవారం పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, తాలూకా కార్యదర్శులు అలీం, సురేష్ నాయక్, ఖాదర్, శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ నాసర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి ఇదే మనందరి లక్ష్యమని మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రమేష్ నాయక్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వీరనపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీముల గడప-గడపకు వెళ్లి వివరించాలని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్ లక్ష్మణ్ ,శివకుమార్ గౌడ్, దుర్గా రెడ్డి, శివ, సందీప్, ఆంజనేయులు, కిట్టు, కార్తీక్, విజేందర్, మల్లయ్య కుమార్, హరికృష్ణ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన చిన్న ఎల్కిచర్ల గ్రామస్తులు

నవతెలంగాణ-షాద్‌నగర్



బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఎల్కిచెర్ల గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని, అలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అభివృద్ధికి ప్రజలు దూరం అవుతారని తెలిపారు. అభివృద్ధి కోరుకునే ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరి, ప్రజలు మరొక్కసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కలీం భాయ్, మాజీ సర్పంచ్ కృష్ణతో పాటుగా 150 మంది పైగా ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సకల జనులకు సమన్యాయం







- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌తోనే సకల జనులకు సమన్యాయం సాధ్యమవుతుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అధిష్టానం కసిరెడ్డి నారాయణరెడ్డిని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి ఆయన తన అనుచరులతో కలిసి రెట్టింపు ఉత్సాహంతో ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకు పోతున్నారు. బుధవారం నియోజకవర్గంలోని ఎలికట్ట, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కసిరెడ్డి, బాలాజీ సింగ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పూటకో పథకంతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వానికి కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. వాస్తవాలు గుర్తించిన ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆయన వెంకటాపూర్‌లో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృతిచెందిన ధర్మానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు తక్షణ సహాయంగా వారికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వెల్దండ మండలం గొల్లోనిపల్లి గ్రామానికి పలువురు నాయకులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు ఎం.డి.ఫరీద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ తదితరులు కసిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచిరెడ్డి కిషన్ రెడ్డిదే గెలుపు

- బీఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి
- మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కృషి వల్లనే ఇబ్రహీంపట్నం అభివృద్ధి





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజవకర్గంలో మళ్లీ మంచిరెడ్డి కిషన్ రెడ్డిదే గెలుపని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కృషి వల్లనే ఇబ్రహీంపట్నం అభివృద్ధి చెందిందన్నారు. నేటి నుంచి మున్సిపాలిటీలో ప్రతి ఓటర్‌ని స్వయంగా కలుస్తానని చెప్పారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బూత్ ఇన్‌చార్జులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం, 100పడకల ఆస్పత్రి, ఆర్డీఓ, రిజిస్ట్రేషన్, తహసీల్దార్, గ్రంథాలయాలకు నూతన భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. రోడ్ల వ్యవస్థను మెరుగు పర్చుకోవడం జరిగిందన్నారు. మున్సిపల్‌లో దాదాపు 75శాతం అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీరోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మున్సిపల్‌లో ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రభుత్వ పథకాలు అందాయని తెలిపారు. 24 వార్డుల్లో 19 వార్డులు బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఉన్నారన్నారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని తెలిపారు. నిరంతర రక్షిత మంచినీరు, కరెంటు నిర్విరామంగా ఇస్తున్నామన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు, గంగపుత్రులకు ముదిరాజులకు చెరువుల ద్వారా ఉపాధి, యాదవులకు గొర్రెల పంపిణీ ద్వారా ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇలా అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గర్భిణులకు పౌష్టికాహార, కేసీఆర్ కిట్టు ద్వారా ప్రభుత్వం నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రం చీకటిమయంగా ఉండిందన్నారు. మళ్లీ ఆ చీకట్లను కొని తెచ్చుకోవద్దన్నారు. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఇవ్వడం లేదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400కే సిలిండర్, రూ. 5000 పింఛను పథకాన్ని ప్రజలందరికీ వివరించి వారి మద్దతు కోరుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, ఆకుల సురేష్, కౌన్సిలర్లు భాను, జగన్, సుల్తాన్, శంకరయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

వంటగది నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న వంటగది నిర్మాణ పనులను బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సాయిరాం మెడికల్ నిర్వాహకులు పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన పాపిశెట్టి కుమారస్వామి కౌసల్య సహకారంతో ఆలయంలో వంటశాలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, ఉపాధ్యక్షులు అప్పం శ్రీనివాసులు, కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి గాజుల సత్యరాములు, యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, నాయకులు వెంకటేష్, రవి, ఈశ్వరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారికి గోలి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆమనగల్



రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని పెద్దాపూర్ గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు గోలి శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై హాజీపూర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బటర్ ఫ్లై ఫుడ్ రెస్టారెంట్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఏఎంసీ డైరెక్టర్ సురమళ్ల సుభాష్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రాజశేఖర్, యాదగిరి, శ్రీనివాస్, రాజు, రెస్టారెంట్ నిర్వాహకులు గణేష్, జగన్, రామచంద్రయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బరిలో టీసీపీఐ

- అభ్యర్థిగా కొంతం మాధవరెడ్డి
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగేంత వరకు లిక్కర్ షాపులను వెంటనే బ్యాన్ చేయించాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అభ్యర్థి కొంతం మాధవరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పోటీ చేస్తుందని ప్రకటించారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అయ్యేంతవరకు లిక్కర్‌ను నిలిపివేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం, మాయమాటలతో అమలుకు సాధ్యం కాని వాగ్దానాలను పాలక ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్నాయన్నారు. మరోసారి ప్రజలను మోసగించేందుకే ముందుకు వస్తున్నాయని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నిత్యవసరాలు సరుకులు ధరలు పెరిగిన పట్టించుకోని ప్రభుత్వం మద్యం దుకాణాలను పెంచి తాగుబోతుల రాష్ట్రంగా మారుస్తుందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి పూర్తి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుమ్మేటి శేఖర్, జంగారెడ్డి, నాయక్, సత్యమ్మ, సైదమ్మ, నీలమ్మ తదితరులు ఉన్నారు.



గిరిజనుల తీజ్ సాంప్రదాయ పండుగ

- కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుల మహేశ్

నవతెలంగాణ-తలకొండపల్లి

గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తారని ప్రపంచంలోను ఆనాటి నుంచి సాంప్రదాయాలను పాటిస్తు పండుగలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుల మహేశ్ తెలిపారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల ఎంపీటీసీ పరిధిలోనీ లక్ష్మి తాండలో ఘనంగా తీజ్ పండుగను జరుపుకున్నారు.

అసెంబ్లీలో కురుమలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- గన్ పార్క్ వద్ద కురుమ సంఘం ఆందోళన

నవతెలంగాణ-గండిపేట్



అసెంబ్లీలో కురుమలకు ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బుధవారం నగరంలోని గన్ పార్క్ వద్ద రాష్ట్ర కురవ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గొరిగే నరసింహ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని పార్టీలకు చెందిన అధిష్టానం ఎమ్మెల్యేల టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తమని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవైసిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ కురుమ, జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం, రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు బిర్లా శ్రీనివాస్, సత్యం కుర్మా, జోగు సోమయ్య, సాయికుమార్, మిరియాల సాయికుమార్, గౌదిచెర్ల శ్రీశైలం, సాయిరాం, కన్ని పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
- ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు
- కాంగ్రెస్ షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్





నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అందరూ న్యాయం వైపు వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల, చౌదరిగూడ మండలంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌదరీగూడ మండలంలో పెద్ద ఎత్తున బైకు ర్యాలీతో వీర్లపల్లి శంకర్‌కు స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారికి ప్రతాప్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా ఉన్న వీర్లపల్లి శంకర్‌ను గెలిపించేందుకు మేమంతా ఆయన వెంట ఉంటామని తెలిపారు. మేము ఎలాంటి స్వార్థంతో పార్టీలోకి రాలేదని, కేవలం వీర్లపల్లి శంకర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఇంకా నియోజకవర్గ పరిధిలో 50 మందికి పైగా సర్పంచులు పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో అన్యాయాలు అక్రమాలు రాజ్యం ఏలుతున్నాయని అక్రమాల పార్టీని వదిలి న్యాయంగా నిలబడ్డ వీర్లపల్లి శంకర్ వద్దకు వచ్చామని అన్నారు. తానే కాదు తన వెంట ఇద్దరు జడ్పీటీసీలు ఒక మాజీ జడ్పీటీసీ ఒక మైనార్టీ నాయకుడు ఇంకా ఎంతో మంది సర్పంచులు వచ్చారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి బీఆర్ఎస్ పార్టీకి వెన్నులో వణుకు మొదలైందని విమర్శించారు. ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, కేసీఆర్ మాదిరిగా కల్లబొల్లి మాటలు చెప్పే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని అన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళు ్తన్నామని వివరించారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 34 లక్షల ఇందిరమ్మ ఇళ్లతో జనం సంతోషంగా ఉన్నారని, మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకాన్ని బీఆర్ఎస్ నాయకులకు తప్ప నిజమైన దళితులకు ఇవ్వలేదు అని అన్నారు. బీసీ బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం మరొక సారి బీసీలను మోసం చేస్తుందని దానిని బీసీలు గమనించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాంగారి నర్సింహులు, జాంగారి రవి, అనిమి గణేష్ గౌడ్,కావాలి నర్సింలుతో పాటుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు వందల మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి , మాజీ జడ్పీటీసీ మమాడి శ్యామ్ సుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రతి బాలరాజు గౌడ్, జమత్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి, లంకల సురేష్ రెడ్డి, కాంగ్రెస్ యువ నేత క్రాంతి రెడ్డి, మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, చౌదరిగూడెం మండల అధ్యక్షులు రాజు, గ్రామ సర్పంచ్ అమ తమ్మ, మాజీ ఎంపీటీసీ నర్సింహ రెడ్డి, లింగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, ఉప సర్పంచ్ రాజు, శేఖర్, వెంకట్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, మట్ట వెంకటేష్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

మండలంలోని మాలేపల్లి గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ దసరా పండుగకు ఇంటికి వచ్చే విద్యార్థులతో పాటు యువకుల్లో స్నేహాభావాన్ని పెంపొందించేందుకు వీలుగా క్రికెట్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, రింగ్ బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసినట్టు వారు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు టోర్నమెంట్ నిర్వాహకులు రవికుమార్, రమణ, రమణారెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా దుర్గామాత శోభాయాత్ర






- కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలతో అలరించిన యువతీ యువకులు

నవతెలంగాణ-ఆమనగల్

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆమనగల్ భక్త మార్కండేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బుధవారం సంప్రదాయబద్ధంగా గంగా ఒడికి సాగనంపారు. ఉదయం దేవస్థానంలో నెలకొల్పిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు అలంకరించిన చీరలను వేలంపాటలో మహిళలు దక్కించుకున్నారు. అమ్మవారి లడ్డుతో పాటు లక్ష్మిహారం వేలంపాటలో భక్తులు పోటీ పడ్డారు. అనంతరం నిర్వహించిన దుర్గామాత శోభయాత్రలో పద్మశాలి మహిళలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు, యువతీ యువకుల ఆటపాటలు, కోలాటాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి సత్యరాములు, ఉపాధ్యక్షులు అప్పం శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ దుర్గయ్య, యువజన సంఘము అధ్యక్షులు మామిడిశెట్టి రవి, ఉపాధ్యక్షులు గంజి సత్యం కార్యదర్శి పున్న వెంకటేష్, కోశాధికారి చేర్కు రవి, మహిళా సంఘం అధ్యక్షురాలు అప్పం అలివేలు, సభ్యులు బావండ్ల శారదా, అప్పం శ్రీలత, బోడ కీర్తి, గంజి రాధ, బావండ్ల సరిత, పున్న ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించండి





- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభ్యర్థి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని, సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల్లో వణుకు మెదలైందని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి, అంతారం గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించినట్టు తెలిపారు. వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వృద్ధులతో మాట్లాడుతూ పింఛన్లు వస్తున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. స్వచ్ఛందంగా గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, యువతీయువకులు, పార్టీ శ్రేణులు జై తెలంగాణ, జైజై కేసీఆర్, కారు గుర్తుకే మన ఓటు' అంటూ పల్లెలు ప్రతిధ్వనించేలా నినాదాలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచార సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ , మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచ్లు వెంకటయ్య కుమారుడు రాములు, జక్కు అలివేలమ్మ కుమారుడు యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి, ధ్యాసమోని చంద్రయ్య, హైమావతి రమేష్, ధరణి శివశంకర్ రెడ్డి,ఉప సర్పంచ్ తిరుపతయ్య ,గ్రామ కమిటి అధ్యక్షులు శ్రీను,అశోక్, కిషోర్, గోపాల్, శంకర్ రెడ్డి, యాదగిరి, రమేష్, జగతయ్య, గోవర్ధన్ గౌడ్, శివ, అశోక్, శేఖర్, నరేష్, మహేష్, నాగయ్య, శ్రీశైలం, యాదయ్య, రాఘవేందర్, నర్సింహ, ఆంజనేయులు, శ్రీను వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగల్ విండో, వార్డు



మెంబర్స్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహాశక్తి కేంద్రం ఎన్నికల కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలో చుక్కాపూర్ గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ మహాశక్తి కేంద్రం ఎన్నికల కార్యాలయాన్ని తలకొండపల్లి బిజెపి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎడవెల్లి, పడమటి తండా, పాతకోట తండా, తాలగుట్ట తండా, చెన్నారం, చుక్కాపూర్, గ్రామాలకు సంబంధించిన బిజెపి బూతు అధ్యక్షులు మదర్ గౌడ్, ఎల్లయ్య, రామకృష్ణ, ఎండి హాజీ, యాదగిరి, రామాంజనేయులు, మాకం జనార్ధన్, హైకోర్టు అడ్వకేట్ విజేందర్, మనీష్ చారి, అమరేష్, నరసింహ, శ్రీకాంత్, రాకేష్, మహేష్, మాధవులు ఠాగూర్ నాయక్ దుర్గపురం కుమార్, కురుమయ్య బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చెన్నారం, రాంపూర్ గ్రామంలో బుధవారం నేనావత్ బిచ్చుని అనారోగ్యంతో బాధపడుతూ, పోలే మల్లేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంతో మృతిచెందారు. ఈ విషయం బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించి ఎమ్మెటే మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో రూ.3వేలు, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ రూ.3వేలు, చెన్నారం సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి రూ. 3వేలు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.5600వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికల యాదయ్య , మాజీ సర్పంచ్ మన్నెమ్మ-యాదయ్య , హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ సప్పిడి జానయ్య , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సప్పిడీ ఆంజనేయులు , శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మోక్తాల రాఘవేందర్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు రామదాస్, జంగయ్య, అంజయ్య, కొమరయ్య, బిఆర్ఎస్ యువ నాయకులు సప్పిడి పాండు, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీశైలం, కుమార్, మహేందర్, రఘుపతి, బన్నీ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-గండిపేట్

దసరా, బతుకమ్మ , నవరాత్రి సంబురాలు ఘనంగా ముగిశాయి. బుధవారం నార్సింగిలో బతుకమ్మ సంబురాలను 17వ వార్డులో కౌన్సిలర్ కే ఉషారాణి ఆధ్వర్యంలో బతుకమ్మలను గొల్ల బావిలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైసిగండిలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో బుధవారం సీఐ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో కవాతు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఎస్ఐ హరిశంకర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సాయుధ దళం పోలీసులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు వీరులు..విప్లవ గుర్తులు

నేడు పాషా, నరహరి 34వ వర్ధంతి





మహబూబ్ పాషా, నరహరి హత్యగావించబడి నేటికీ 34 సంవత్సరాలు గడిచినా ఆ నాలుగు అక్షరాల గుర్తులు జ్ఞాపకం వస్తూనే ఉన్నాయి. మనల్ని విడిచి పోయిన.. మన జీవితంలో నిత్యం తారస పడుతూనే ఉన్నారు. వారి ఉద్యమ సారథ్యంలో ఉత్తేజ యుద్ధమైన వారు, ఉద్యమ అక్షరాలు నేర్చుకున్న వారు, ప్రజావర్గ పోరాటంలో ప్రత్యేకమైన ప్రజల చైతన్యం ప్రజా పోరాటాలను ముందుకే నడిపించింది. రాజీలేని పోరాటాన్ని నిర్వహించింది. భూస్వాముల కుట్రలను బహిర్గతం చేస్తు ప్రజా ఉద్యమాన్ని ముందుకు సాగించింది. కన్నుకుట్టి భూస్వామ్య వర్గం కాంగ్రెస్, ఆర్ఎస్ఎస్ ముసుగులో వారిని 1989అక్టోబర్ 26 అర్థరాత్రి హత్య చేశారు.

- భూస్వామ్య శక్తుల చేతుల్లో హత్యకు గురైన యోధులు
- ప్రజా, రైతాంగ పోరాటాల మార్గదర్శకులు

హత్యాకాండను నిరసిస్తూ విశేష ప్రజానీకం, ఆనాటి యువత నిలబడిన తీరు అజయమైనది. వారి అమరత్యం మంచాల మండలం ఉద్యమ ప్రస్థానంలో నిర్దిష్ట ప్రజా పోరాటాలకు వేదికయ్యింది. 1989 మండల పరిషత్ ఎన్నికల్లో నరహరి మంచాల మండల పరిషత్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆనాటి మండల ప్రజా అధ్యక్షులు, డైరెక్టర్ల ఎన్నికల్లో సీపీఐ(ఎం) పూర్తి మెజారిటీతో విజయం సాధించింది. 1988లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆరుట్ల కేంద్రంగా నిర్వహించిన సభలు ప్రధాన భూమికపోషించాయి. ఆనాటి పాలకులు మంచాల మండల ఎన్నికల్లో సీపీఐ(ఎం) గెలిచే ప్రసక్తే లేదని, ఒకవేళ గెలిస్తే ఏనుగు మీద ఊరేగిస్తానని సభల్లో ప్రకటించారు. కానీ సీపీఐ(ఎం) గెలుపును ఆపలేకపోయారు. మహబూబ్ పాషతో ఒకసారి మాట్లాడిన వారు తప్పకుండా మాట్లాడా లనిపించేది. ఎవరితో మాట్లాడిన మనసు నిండా మాట్లాడేవారు. విషయాలను స్పష్టంగా పరిశీలించేవారు. రాజీ పడేవారు కాదు. తన ఆత్మీయతతో ఇతరులను కట్టిపడేసేవారు. కార్యకర్తల యెడల అత్యంత శ్రద్ధ చూపేవారు. ఏ గ్రామంలోనైనా ఒక కార్యకర్త అసంతృప్తిగా ఉన్నాడంటే తక్షణ ఆ గ్రామం వెళ్లి మాట్లాడి సరి చేసేవారు. ఏ శాఖలోనైనా నిర్మాణ సమస్య ఉత్పన్నమైతే తక్షణ పరిష్కరించేవారు. శాఖల సమావేశాల్లో అనేక సామెతలను వాడి నవ్వించేవారు. నాయకుల పొరపాట్లను ఎత్తిచూపాలని పార్టీ సభ్యులను ప్రోత్సహించేవారు. విమర్శ, ఆత్మవిమర్శ ప్రతి శాఖలకు పార్టీ శాఖలకు గుండెకాయ లాంటివని చాటి చెప్పేవారు. ఏ ఒక్క కార్యకర్తను పోగొట్టుకునేవారు కాదు. సిద్ధాంతం ఆధారంగా నిర్మాణం బలోపేతానికి కృషి చేసి, రంగారెడ్డి జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించారు. ప్రతి సందర్భంలో ధైర్య సాహసాలను ప్రదర్శించేవారు. చివరకు ప్రజలతో మమేకమై భూమిలేని నిరుపేదలను భూపోరాటాల వైపు నడిపించారు.

మహబూబ్‌పాషా నాయకత్వంలో ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటాలు దాదాపుగా 70 గ్రామాల్లో జరిగాయి. వేలాది ఎకరాలను భూస్వాముల నుంచి విడిపించి పేదలకు పంచబడ్డాయి. ఆనాటి పోరాటం ఫలితంగా వచ్చిన భూములు నేటి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు తన అవసరాలకు లాగేసుకుంటున్నాయి.

పార్టే నిత్య కృత్యం..

ఉదయం లేచింది మొదలు బోరు వద్దకు వెళ్లి బట్టలు ఉత్తుకొని స్నానం చేసేవారు. అక్కనుండి జనంతోనే ఉండేవారు. ఆ రోజుల్లో ఇబ్రహీంపట్నం కార్యాలయ కేంద్రమే లేదు. మల్లప్ప కాంటే సీపీఐ(ఎం) పార్టీ సెంటర్, ఆరుట్లలో మంగలి లక్ష్మయ్య డబ్బా కేంద్రంగా ఉండేది. ఆర్థిక విషయాల్లో నిజాయితీగా ఉండేవారు. హైదరాబాదు వెళ్లాల్సి వస్తే దారికి అవసరమైన డబ్బులు తిరిగి అడుక్కునేవారు.

అక్టోబర్ 26 పేదల గుండెల్లో చీకటి రోజు...

డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడలో 1989అక్టోబర్ 27న జరగనుంది. ఈ మహాసభలకు అనంతరం 27, 28 తేదీల్లో పార్టీ ప్రతినిధులకు శిక్షణా తరగతులు నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించింది. కాగా, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న మహబూబ్‌పాష, ఎంపీపీగా పని చేస్తున్న నరహరిలు గ్రామాల్లో నుంచి మహాసభలకు వెళ్లాల్సిన ఉండగా.. 26 గురువారం సాయంత్రం గ్రామాల్లో నుంచి ప్రజలను తరించేందుకు వాహనాలను మాట్లాడి తిరిగొస్తున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మంచాల మీదుగా జాపాలకు వెళ్లేందుకు గానూ స్కూటర్‌పై వస్తుండగా పాషా, నరహరిలను కొంతమంది వెంబడించారు. కాగా, ఇప్పటికే నోముల దాటిన తర్వాత లింగంపల్లి గేటు వద్ద ఉన్న మూలమలుపు వద్ద రోడ్డుపై ప్రత్యర్థులు ముళ్లకంచ వేశారు. అది గమనించిన వారు తమ వాహనాన్ని దిగగానే ప్రత్యర్థులు గొడ్డళ్లు, కత్తులతో వారిపై దాడి చేసి అతిదారుణంగా హత్య చేశారు. అనంతరం, పెట్రోల్ పోసి నేతలిద్దరి మృతదేహాలను కాల్చేశారు. ఉదయాన్నే పాష, నరహరి హత్యవార్త దావాణంలా వ్యాపించింది. ఈ ప్రాంతం అగ్నిగుండంగా మారింది. పేదల బతుకుల్లో వెలుగులు నింపిన పాషా, నరహరిలు ప్రజలను విడిచి వెల్లడంతో మంచాల మండలం కన్నీటి సంద్రంగా మారింది. దాడులకు పాల్పడ సరైంది కాదని పార్టీ నాయకత్వం కార్యకర్తలకు పిలుపునిచ్చింది. శాంతిని ప్రజలు కన్నీటి సంద్రాల మధ్య జాపాల గ్రామంలో అంత్యక్రియలు జరిపారు. వారు రగిలించిన స్ఫూర్తి, వారి ఆదర్శాలతో గత 34ఏళ్లుగా మంచాల మండలంలో ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉంది. 1989 పాష, నరహరి హత్య అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికలోల స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సీపీఐ(ఎం)కు పట్టంగట్టారు.

కడు బీదకుటుంబం...

మంచాల మండలం జాపాలలో బీద కుటుంబంలో సయ్యద్‌మీన్, సాతిమా దంపతులకు మహబూబ్‌పాష జన్మించారు. చిన్నతనంలో నగరంలోని తన మేనమామల దగ్గర పెరిగిన మహబూబ్‌పాష, ఏడో తరగతి వరకు అక్కడే ఓ ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం తన స్వగ్రామమైన జాపాల గ్రామానికి వచ్చిన ఆయన తదల్లిదండ్రుల కష్టాలను చూసి చదువుకుంటే పూటగవదని భావించి చదువును వదిలేశాడు. తండ్రి చేస్తున్న పనిలో ఆయనకు చేదోడువాడోదుగా ఉంటూ అదే పనిని వృతిగా ఎంచుకుని యుక్త వయస్సుకు వచ్చాడు. అప్పట్లో కట్టెలలోడ్‌కు రూ.12లు ఉండేవి. పూటగడిచేందుకు చేస్తున్న వృత్తిలో కూడా ఎందరో వారికి అడ్డుతగులుతుండేవారు. గ్రామాల నుంచి కట్టెలను, సీతాఫలాల ఎండ్లబండ్లలో నింపుకుని తీసుకళ్తుండేవారు. జంగ్లాత్ అమీన్, వారి కింద పని చేసే సాకీధర్, షేక్‌దారు అడ్డుతగిలి లంచాలు వసూలు చేస్తుండే వారు. దీన్ని సహించని మహబూబ్‌పాష శ్రమమాది, కట్టెలు మావి, లంచమెందుకు ఇవ్వాలంటూ వారిని ఎదిరించి నగరానికి కట్టెలు తరలించేవారు. అనంతరం కట్టెలు, పండ్లను నగరానికి తరలించే ఎడ్లబండ్ల వారందరిని ఏకం చేశారు. అక్కడి నుంచి తన ఉద్యమ ప్రస్తానాన్ని ప్రారంభించారు. అటవీశాఖ అధికారులు పేదలపై చేస్తున్న అరాచకాలకు ఎదురొడ్డి పోరుబాట పట్టిన మహబూబ్‌పాష, ఎర్రజెండా నీడలో ఉండి ఉద్యమం చేయాలని భావించారు. తన 19వ ఏటనే సీపీఐ(ఎం)లో చేరి, తెలంగాణ సాయుధ పోరాట యోధులు భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, మల్లు వెంకటనర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, కాచం కృష్ణమూర్తి, అడివయ్య, జంగారెడ్డి, పోచమోని జంగయ్య, కోటప్ప, శ్రీరాం వెంకటయ్య సారధ్యంలో పని చేశాడు. ఉర్దూ మీడియంలో ఏడో తరగతి చదివిన పాషకు తెలుగులో అంతగా చదువుపై పట్టులేకపోయేది. తన 21వ ఏటా పార్టీ నుంచి ఆయనకు ప్రాథమిక, 22వ ఏటా పార్టీలో ఆయనకు పూర్తిస్థాయి సభ్యత్వం లభించింది. తన 24వ సంవత్సరంలో పేదలకు, రైతు కూలీలకు ప్రబుత్వ భూములు పంపిణీ చేయాలని భావించగా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున భూపోరాటాలు జరిపి భూములు పంచిన ఘన మహబూబ్‌పాషకే దక్కింది.

అనేక సార్లు దాడులు...

భూపోరాటాలు, పేదల సమస్యలపై ఉద్యమాలు, గ్రామగ్రామాన కమ్యూనిస్టు పార్టీ బలోపేతం, భూస్వాములు, పెత్తందారులపై పేదల తిరుగుబాలు .. ఇలా ఎన్నో చేస్తూ పేదల గుండెల్లో నిలిచిన పోయిన మహబూబ్‌పాషను అంతమొందించేందుకు ప్రత్యర్థులంతా ఏకమయ్యారు. అప్పట్లో జరిగిన సర్పంచి ఎన్నికల్లో మహబూబ్‌పాష ఇతర నాయకుల ఉద్యమాల వల్ల ఆకర్షితులైన మండల ప్రజలు సీపీఐ(ఎం) అభ్యర్థుకు పట్టం కట్టారు. ఇది చూసి ఓర్వలేని ఇతర పార్టీల నాయకులు, పెత్తందారులు భూస్వాములంతా ఏకయ్యారు. పలు సార్లు ఆయనపై ప్రత్యక్ష దాడులు చేసినా తృటిలో తప్పించుకున్నారు. చివరకు భూస్వాముల చేతిలో హత్యకు గురయ్యారు. వర్గపోరాటాలే వారికి ఇచ్చినిజమైన నివాళ్లు.

మహబూబ్ పాషాతో నా ప్రయాణం

1973లో మహబూబ్ పాషాతో నాకు పరిచయం ఏర్పడింది. ఆనాటి నుండి నన్ను ఎల్లప్పుడూ వదిలిపెట్టలేదు. గ్రామంలో 50 మందిని పోగేసి క్లాసులు నిర్వహించాము. మౌలాలి రాంరెడ్డి, టీచర్లు ప్రతి ఆదివారం రాత్రి రెండు గంటల వరకు క్లాసులు బోధించేవారు. 1974లో పార్టీ ఆరుట్ల గ్రామ కమిటీ కార్యదర్శిగా, తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాను. ఏ నిర్మాణ సమస్య వచ్చినా ఇద్దరం వెళ్లే వారం. ప్రతిరోజు రాత్రిళ్లు శాఖ సమావేశాలు జరిగేవి. ఆనాడు శాఖల నిర్మాణం, బలోపేతంగా ఉండడానికి చేసే కషే చాలా పెద్దది. 1989 మొదటిసారి రంగారెడ్డి జిల్లా కమిటీగా ఏర్పడింది. అంతకు ముందు నల్గొండ జిల్లా కింద ఇబ్రహీంపట్నం ఉండేది. 1990లో జిల్లా కార్యదర్శిగా నేను ఎన్నికయ్యాను. నియోజకవర్గం మూడుసార్లు సీపీఐ(ఎం) గెలిచింది. రెండు సార్లు టీడీపీతో ఒకసారి కాంగ్రెస్‌తో పొత్తుల్లో గెలిచాము. రాష్ట్ర సెంటర్ నుండి రంగారెడ్డి జిల్లాలో ఒక ప్రయోగశాలగా మార్చింది.



- పి.జంగారెడ్డి
సీపీఐ(ఎం) పూర్తి రాష్ట్ర కమిటీ సభ్యులు,
రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.

దుర్గామాత నిమజ్జనంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో దుర్గామాత సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. దుర్గామాత నిమజ్జనంలో భాగంగా వేలం పాటలో మంగళవారం రూ,23,016 వేలతో దుర్గాభవాని మేడలో దండను తొమ్మిది రోజులు పూజలు అందుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దరువుల అశోక్ , దరువుల అంజయ్య కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్ రాజ్, విష్ణు గౌడ్, ఈశ్వర్ గౌడ్, సంతు కమిటీ సభ్యులు గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఎరన్‌పల్లి శ్రీనివాస్





బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణ ఉద్యమకారుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల కన్న తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని ఉద్దేశంతో బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏ ఆకాంక్షలతో ఏర్పాటు అయిందో ఆ ఆకాంక్షలు నెరవేర్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఇతర రాష్ట్రాల కన్న తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఎరన్‌పల్లి శ్రీనివాస్‌కు సముచిత స్థానం కల్పిస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, కన్నోజు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, నరేష్ గౌడ్, దస్తప్ప, జగన్, అశోక్, వెంకటయ్య, శ్రీనివాస్, సర్పంచులు సయ్యద్ అంజాద్, శివకుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కుస్మ సముద్రం, చెరువు ముందలి తండాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక





నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం కుస్మ సముద్రం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌కు చెందిన ఆదర్శ యువజన సంఘం మాజీ అధ్యక్షులు వడ్డే బీములు, గజ్జి రామకృష్ణ, గజ్జిరవి, గజ్జినరేష్, గజ్జి వెంకటయ్య, గజ్జిశివకుమార్, గజ్జిరాహుల్, దాసరి నరేందర్, దాసరి పాపయ్య, కొండ్డిపల్లి దశరథ్, బైరం రాములు, డ్యాగ రవి, వేపూరి శేఖర్ బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.

చెరువు ముందలి తండాలో ...

మండలం చెరువు ముందలి తండాకు చెందిన చందు, వెంకటేష్, రెడ్యా, లోక్య, దశరథ్, శ్రీకాంత్, విశాల్, ప్రకాష్, బాలు, శ్రీశైలం, బాలు, శ్రీను, గోవింద్, రమేష్, జె రాజు, కే భాష, కే లోకేష్, జె సాయికుమార్, తదితరులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు విఠల్ నాయక్ సీనియర్ నాయకులు రవి నాయక్, అంతారం సర్పంచ్ కృష్ణ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం





- డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ ప్రేమనగర్ కాలనీలలో కాంగ్రెస్ 6 గ్యారెంటీలను డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రతీ నెల 2,500 రూపాయలు, కేవలం 500 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు.

రైతు భరోసా పథకం కింద

ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్,పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మండల అధ్యక్షుడు భూమనగారి పరశురాం రెడ్డి, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు యండి.ఎజాజ్, కౌన్సిలర్లు ఎండి. రియాజ్, మల్లేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జరుపుల శ్రీనివాస్, సర్పంచ్ రాజపుల్లారెడ్డి, మైనార్టీ నాయకులు షోయబ్, కాంగ్రెస్ నాయకులు చిన్న నర్సింలు,పాలాద్రి శ్రీను,అనేం ఆంజనేయులు,నజీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరిన యువత











- తాండూరులో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు
- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి, జడ్పీటీసీ ప్రమోదినిదేవి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్న పలువురు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతుంది. బుధవారం తాండూర్ పట్టణ కేంద్రంలో12వ వార్డులో వార్డుకు చెందిన నరేష్, హేమలత తదితరులు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని పలువురు నివాసాలకు వెళ్లి బీఆర్ఎస్ పథకాలతో పాటు పార్టీ మానిఫెస్టోను ఆమె వివరిస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టడంతో పాటు తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యే కాబోతున్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామరచేడ్, నావంద్గి గ్రామాల యూత్ బీఆర్ఎస్‌లో చేరారు. వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినిదేవి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకులు శ్రీశైల రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, ఎమ్మెల్యే పనితీరు నచ్చి పార్టీలోకి వస్తున్నారని అన్నారు. మరొక్కసారి ఎమ్మెల్యేను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని యువత ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాతల నిమజ్జనం



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత విగ్రహాన్ని బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుతూ, నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం లక్నాపూర్ ప్రాజెక్ట్ లో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐటీ హైదరాబాద్ 25వ వార్షికోత్సవం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అత్యాధునిక పరిశోధనలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లో దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) హైదరాబాద్ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెండేళ్ల ఈ ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రామ్ వర్కింగ్ ప్రొఫెషనల్స్ షెడ్యూల్‌కు అనుగుణంగా రూపొందించారు. ఐఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులు, ఇండస్ట్రీ నిపుణులచే సమగ్ర పాఠ్యాంశాలను అందిస్తుంది. అధ్యాపకులతో ప్రత్యక్షంగా విద్యార్థులు ఇంటరాక్టివ్ సెషన్‌లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు. ప్రాక్టికల్ అప్లికేషన్ అనేది ప్రోగ్రామ్లో ప్రధాన భాగంగా ఉంది. ఇందులో పాల్గొనే వారు ప్రాజెక్టులలో పని చేస్తారు. ఇది ఉపాధిని మెరుగుపరిచే అవకాశంగా ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ అనుభవజ్ఞులైన మెంటార్ యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది కెరీర్ డెవలప్ కు సహాయపడనుంది. ఈ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేసిన వారు ఐఐఐటీ హైదరాబాద్ ప్రతిష్టాత్మకమైన సర్టిఫికెట్ అందుకుంటారు. ఐఐఐటీ హైదరాబాద్ పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లో కూడా భాగం కానున్నారు. ఈ సందర్భంగా ఐఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజే నారాయణన్ మాట్లాడుతూ తమ 25 ఏండ్ల ప్రయాణం అద్భుతమైనదన్నారు. ఏఐ పరిశోధన, బోధన, ఆవిష్కరణలలో ఎనలేనిదన్నారు. ఈ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్నామని తెలిపారు. ఈ ఇనిస్టిట్యూట్ 1998లో ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి అసాధారణమైన ప్రతిభతో ముందుకు వెళ్తుందన్నారు. ప్రపంచ వ్యాప్త గుర్తింపు సంపాదించిపెట్టిన అద్భుతమైన పరిశోధనలకు సహకారం అందించిందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రాం అనేది మారుతున్న టెక్ ల్యాండ్‌స్కేప్‌లో రాణించడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ టెక్ టాలెంట్‌ను పెంపొందించడంలో తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. టాలెంట్‌స్ప్రింట్, ఐఐఐటీ హైదరాబాద్ కలయిక మారుతున్న అవసరాలను తీర్చనుందన్నారు. లెర్నర్స్‌కు కొత్త అభ్యాస ఎంపికలను తీసుకురానున్నామని తెలిపారు. ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రాం ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను ఔత్సాహిక, అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఐఐఐటీ హైదరాబాద్ గ్లోబల్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా 25 ఏండ్లు పూర్తి చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రామ్ ప్రారంభించిందన్నారు. డిజిటల్ యుగం కోసం సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడం, ప్రతిభను పెంపొందించడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ప్రతిష్టాత్మక ఐఐటీలను అందించే ఈ మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు మద్దతు ఇవ్వడంలో ఐఐఐటీ హైదరాబాద్ విద్యా నైపుణ్యం, టాలెంట్‌స్ప్రింట్ అనుభవం ఈ ప్రత్యేక కార్యక్రమానికి వన్నె తెచ్చిందని, ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులు అందుబాటులో కలవన్నారు. మొదటి కోహోర్ట్ జనవరి 2024లో ప్రారంభం కానుందన్నారు.

దళిత జాతులను సీఎంగా చేయడమే పార్టీ లక్ష్యం

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్
- పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తమ పార్టీ అధికారంలోకి వస్తే దళిత జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ముఖ్యమంత్రి పదవి సాధించి పెట్టడమే తమ పార్టీ లక్ష్యమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టి సామాజిక వర్గాలకు అన్ని జీవన, సామాజిక రంగాలలో సోషల్ జస్టిస్ అమలు చేస్తామని, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా, మేధావుల హక్కులు అమలు, పౌరులందరికి సామాజిక రక్షణ కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.దళిత జాతులకు రక్షణ కల్పించడం, ఎస్సీ, ఎస్టీ చట్టంను పటిష్టంగా అమలు చేయడం, నిందితులను కఠినంగా శిక్షించడం, వ్యవసాయ, పారిశ్రామిక, పర్యావరణ రంగాలను అభివద్ధి చేయడం, పౌరులందరికి ఆరోగ్యం రక్షణ, సంక్షేమం, జీవన అవకాశాలను ఉచితంగా కల్పిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 80 శాతానికి పెంపుదల, ప్రజలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందజేస్తామన్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం సాధనకు కృషి, భూమిలేని పేదలందరికి రెండు ఎకరాల భూమి పంపిణి, భూసంస్కరణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడం, సొంత ఇల్లు లేని వారికి ఐదు సెంట్లు భూమి పంపిణి, గహం ఉచితంగా నిర్మించడం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామన్నారు.విద్యా, ఉద్యోగ, ఆరోగ్య రంగాలకు బడ్జెట్ లో 50 శాతం నిధులను కేటాయిస్తామని, తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, కోర్టుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హామీలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ ఎన్నికల కమిటీ అధ్యక్షులు వి.ఎల్.రాజు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

- చేవెళ్లలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్
- వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో బుధవారం మండలంలోని తంగడపల్లి, మల్కాపూర్ గ్రామాల నుంచి వివిధ పార్టీల చెందిన దాదాపు 150 మంది కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీం భరత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. నెల రోజులు కాంగ్రెస్ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు మద్దెల శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మెనిఫెస్టోపై ప్రజలకు అవగాహన





- కుత్బుద్దీన్ గూడలో ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ-మొయినాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కుత్బుద్దిన్ గూడ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ అభివృద్ధి పనులు, మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్‌తో కొట్లాడి నిధులు తెచ్చి తన సొంత ఇల్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని గుర్తుచేశారు. కొన్నేండ్లుగా ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్నా, మనకు స్వాతంత్రం రాలేదనీ, అసలైన స్వాతంత్రం తెచ్చింది కేసీఆర్ అని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎన్ని కోట్లు వచ్చినా దిగమింగిన ప్రతిపక్షాలు కేసీఆర్ లాగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు తేలేదని విమర్శించారు. ఈసారి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను మూడవసారి గెలిపించాలని కోరారు. తాను గెలిచిన తర్వాత గ్రామంలోని ప్రతి సమస్య, సమూలంగా సమస్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, పార్టీ మండలాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జయవంత్ గ్రామ సర్పంచ్ పద్మమ్మ, మార్కెట్ డైరెక్టర్ రాహుఫ్, శ్రీహరి, సునీల్, రమేష్ ,కిరణ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి పాషా, విలేజ్ ప్రెసిడెంట్ జావిద్ హుస్సేన్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత లడ్డూ దూదివారి కుటుంబం కైవసం

నవతెలంగాణ-మొయినాబాద్

నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజించిన వేడిపల్లి గ్రామస్తులు బుధవారం రథోత్సవ కార్యక్రమంలో భాగంగా లడ్డూను వేలం వేశారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ సర్పంచ్ దూది ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఈ లడ్డూను రూ.లక్షా లకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత భక్తులుగా ఆమెను పూజిస్తూ భక్తిశ్రద్ధలతో రెండవసారి ఈ లడ్డును కైవసం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధూది పురుషోత్తం, ధూది ప్రవీణ్‌కుమార్, ధూది విజయ్ కుమార్, ధూది రాజశేఖర్, ధూది శశిధర్, తెలుగు ఎంకటయ్య, చందపాటి జంగయ్య, యాదయ్య

